ప్రజాశక్తి
బుధవారం 24 ఏప్రిల్ 2024
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

సత్తా చాటిన సర్కారు బడులు

◆ టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు ◆ వికసించిన పేదింటి విద్యాకుసుమాలు

ప్రజాశక్తి - విలేకరుల యంత్రాంగం

టెన్త్ ఫలితాల్లో విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని సర్కారు బడులు సత్తా చూపాయి. ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ఉత్తీర్ణతా శాతాలను నమోదు చేశాయి. పేదింటి విద్యా కుసుమాలు విరబూసాయి. ప్రత్యేక తరగతుల నిర్వహణ, ఆధునిక బోధనా పద్ధతులు, ఉపాధ్యాయుల ప్రత్యేక శ్రద్ధ, వసతుల మెరుగు, సకాలంలో పాఠ్యపుస్తకాలు సరఫరా వంటి కారణాలు మెరుగైన ఫలితాలకు దోహదం చేశాయి. చోడవరం మండలంలో 14 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉండగా.. వాటిలో ఒకటి మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, మరొకటి కెజిబివి కాగా మిగిలిన 12 జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు. ఈ పాఠశాలల నుండి ఈ ఏడాది 756 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వారిలో 676 మంది పాసయ్యారు. 89.40 శాతం ఉత్తీర్ణత నమోదైంది. చోడవరం గురుకుల పాఠశాల శతశాతం ఉత్తీర్ణత సాధించింది. ఈ పాఠశాల విద్యార్థులు కె.ధనలక్ష్మి 588 మార్కులు, ఎం.స్వాతి 585 మార్కులు సాధించారు. లక్ష్మీపురం ఉన్నత పాఠశాలలో 109 మందికి 104 మంది పాసయ్యారు. 95 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కెజిబివి నుండి 38 మంది విద్యార్థులకు 36 మంది (94 శాతం) ఉత్తీర్ణులయ్యారు. మిగతా పాఠశాలల్లోనూ మెరుగైన ఫలితాలే వచ్చాయి. సబ్బవరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి 530 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 430 మంది (81 శాతం) ఉత్తీర్ణులయ్యారు. సబ్బవరం ప్రభుత్వ పాఠశాలకు చెందిన బి.మోన్విత 583 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. రావికమతం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుతున్న అక్కాచెల్లెళ్లు సుజనశ్రీ, సంజనశ్రీ శభాష్ అనిపించుకున్నారు. సుజనశ్రీ 568, సంజనశ్రీ 559 మార్కులతో పలువురి మెప్పు పొందారు. నర్సీపట్నం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు కోనా భవితేష్ 594, వంటాకుల వైశాలి దేవి 587, అడిగర్ల హేమ లక్ష్మణ కుమారి 586 మార్కులతో శభాష్ అనిపించుకున్నారు.

కె.ధనలక్ష్మి (588 మార్కులు)

ఎం.స్వాతి (585 మార్కులు)

విశాఖ జిల్లాలోని చంద్రంపాలెం పాఠశాలకు చెందిన 83 మంది విద్యార్థులు 500కు పైబడి మార్కులు సాధించారు. ఇనుపకుర్తి నవ్యకు 584, మోసురు తరుణ్ కుమార్‌కు 580 మార్కులు వచ్చాయి. రిక్షా కాలనీ సమీపంలో ఉన్న బాలికల గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించారు. 72 మంది విద్యార్థినులకుగాను 70 మంది ఉత్తీర్ణులయ్యారు. వై.అమృతవర్షిణి 572, కె.వర్షిని ప్రియాంక 564, సిహెచ్.వర్షిని 562 మార్కులు సాధించగా దాదాపుగా 27 మంది విద్యార్థులు 500 పైబడి మార్కులు సాధించారని ప్రిన్సిపల్ టి.నాగమణి తెలిపారు.. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల, కళాశాలల ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త ఎస్.రూపవతి మాట్లాడుతూ గడిచిన విద్యా సంవత్సరంల కంటే ఈ విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలు వచ్చాయని తెలిపారు.

(పూర్తి వివరాలు, మరికొన్ని వార్తలు 7లో..)

ఆనందపురంలో ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం జగన్

విశాఖలో కొనసాగిన జగన్ బస్సుయాత్ర

అభివాదం చేస్తూ ముందుకు సాగిన సిఎం

సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో తలపెట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 21వ రోజు మంగళవారం విశాఖలోనే కొనసాగింది. ఎండాడ ఎంవివి సిటీ నైట్ స్టే పాయింట్ వద్ద బస్సు యాత్ర ప్రారంభమైంది. తొలుత బిజెపి, జనసేన, టిడిపిల నుంచి పలువురు .జగన్ సమక్షంలో వైసిపిలో చేరారు. బిజెపి నేత, మాజీ మేయర్ పులుసు జనార్ధనరావు, విఎస్.ప్రకాష్.రావు, కర్రి గోవింద్, తప్పాల అప్పారావు, గొల్లపల్లి గోవింద్, వరప్రసాదరెడ్డి, సంపత్ కుమార్ వైసిపిలో చేరిన వారిలో ఉన్నారు. మధురవాడలోని వైఎస్ఆర్ స్టేడియంలో పర్యటించిన సిఎం జగన్‌ను చూసేందుకు భారీగా జనం తరలివచ్చారు. అనంతరం పెద్దిపాలెంలోని చెన్నాస్ కన్వెన్షన్ సెంటర్‌కు సిఎం జగన్ చేరుకున్నారు. వైసిపి సోషల్ మీడియా ప్రతినిధులతో ముఖాముఖి నిర్వహించారు. ఆ తరువాత బస్సు యాత్ర విజయనగరంలోకి ప్రవేశించింది.

:ప్రజాశక్తి - ఆనందపురం, పిఎం.పాలెం విలేకరులు :

ఓటు సద్వినియోగంతో ప్రజాస్వామ్య పరిరక్షణ

▶ వార్త 2లో..

వైభవంగా పోలమాంబ పండగ

▶ వార్త 2లో..

ఉత్సాహంగా సిపిఎం ఎన్నికల ప్రచారం

▶ వార్త 8లో..

చెన్నయ్ ఎగ్మోర్, హతియాలకు ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ :ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈస్ట్‌కోస్ట్ రైల్వే విశాఖపట్నం-చెన్నయ్ ఎగ్మోర్, విశాఖపట్నం-హతియా మధ్య ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది. ఈ మేరకు 08557 విశాఖపట్నం-చెన్నై ఎగ్మోర్ వేసవి ప్రత్యేక రైలు ఈనెల 27 నుండి వచ్చేనెల 29 వరకు ప్రతి శనివారం సాయంత్రం ఏడు గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.45 గంటలకు చెన్నై ఎగ్మోర్ చేరుకుంటుంది. 08558 చెన్నై ఎగ్మోర్, విశాఖపట్నం వేసవి ప్రత్యేక రైలు ఈనెల 28 నుండి వచ్చేనెల 30 వరకు ప్రతి ఆదివారం ఉదయం 10.30 గంటలకు చెన్నై ఎగ్మోర్ నుంచి బయలుదేరి అదేరోజు రాత్రి 22.35 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. విశాఖ, చెన్నయ్ ఎగ్మోర్ మధ్య పది ట్రిప్పులు నడిచే ఈ రైళ్లుదువ్వాడ, అనకాపల్లి, ఎలమంచిలి, తుని, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు గూడూరు మీదుగా ప్రయాణిస్తాయి.

08555 విశాఖపట్నం, హతియా వేసవి ప్రత్యేక రైలు ఈనెల 28 నుండి వచ్చేనెల 30 వరకు మిగతా 2లో..

బెల్లం మార్కెట్లో కొలగార్ల నిరసన

ప్రజాశక్తి - అనకాపల్లి : అనకాపల్లి బెల్లం మార్కెట్‌లో వ్యాపారులకు, కొలగార్లకు కూలి చెల్లింపు విషయంలో పది రోజులుగా ఒప్పందం కుదరకపోవడంతో బెల్లం మార్కెట్‌లో లావాదేవీలు నిలిచిపోయాయి. గతంలో మార్కెట్‌లో వ్యాపారులు కొలగార్లకు ప్రతివారానికి ఒకసారి చెల్లింపులు చేసేవారు. అయితే ఏ రోజుకు ఆ రోజు తమకు కూలి చెల్లించాలని కొలగార్లు పట్టుబట్టారు. దీంతో వ్యాపారులకు కొలగార్లకు మధ్య అంగీకారం కుదరలేదు. పది రోజుల నుంచి మూడుసార్లు ఇరుగ్రూపులు సంప్రదింపులు, చర్చలు జరిపినా ఒక కొలిక్కి రాలేదు. దీంతో కొలగార్లు నిరసన కొనసాగిస్తున్నారు.

విశాఖ లోక్‌సభ స్థానానికి

కాంగ్రెస్ అభ్యర్థి సత్యారెడ్డి నామినేషన్

నగరంలో ఇండియా వేదిక పార్టీల ఉత్సాహపూరిత ర్యాలీ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం లోక్‌సభ స్థానం నుంచి ఇండియా వేదిక నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పులుసు సత్యారెడ్డి మంగళవారం కలెక్టరేట్‌లో లోక్‌సభ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ముందుగా అల్లిపురం జెండా చెట్టు వద్ద ఉన్న శ్రీ విజయ దుర్గ ఆలయం నుంచి వందలాది మందితో నామినేషన్ ప్రదర్శన చేపట్టారు. కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. నామినేషన్ అనంతరం సత్యారెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాను ఎంపీగా విజయం సాధిస్తే విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటానని అన్నారు. విశాఖలో కాంగ్రెస్ పుంజుకుందని తెలిపారు. ఇక్కడ సిపిఎం, సిపిఐ, వామపక్ష పార్టీలు బలంగా ఉన్నాయన్నారు. ఆ పార్టీలతో కలిసి ఇండియా వేదికగా తాము ఏర్పడి ఎన్నికలను ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. పోలవరం ప్రాజెక్టు సత్వర మిగతా 2లో..

నామినేషన్ ర్యాలీలో సత్యారెడ్డి

ప్రదర్శనలో ఇండియా వేదిక పార్టీల కార్యకర్తలు

మొదటి పేజీ తరువాయి..

కాంగ్రెస్ అభ్యర్థి సత్యారెడ్డి నామినేషన్

నిర్మాణానికి, విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటుకు, ఎపికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుకు తాము కృషి చేస్తామన్నారు. బిజెపి పాలనలో దేశంలో మతతత్వం, కార్పొరేట్ల హవా పెరిగాయన్నారు. బిజెపిలో అవినీతిపరులు అధికంగా చేరుతున్న విషయాన్ని గుర్తుచేశారు. మణిపూర్‌లో హింసను ఎవరూ మరిచిపోలేరన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రంలో నిరుద్యోగం అధికంగా ఉందని అన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, అభివృద్ధి కుంటుపడిందని తెలిపారు.. కార్యక్రమంలో సిపిఎం గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి, ఆ పార్టీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఎ.విమల, సిపిఎం జిల్లా నాయకులు ఎం.సుబ్బారావు, వై.రాజు, కె.నర్సింగరావు, కాంగ్రెస్ నాయకులు నారాయణరెడ్డి, గుర్రం కనకారావు, అరుగుల రాజేష్ పాల్గొన్నారు.

దక్షిణ అభ్యర్థిగా వాసుపల్లి సంతోష్ నామినేషన్

దక్షిణ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా వాసుపల్లి సంతోష్ కుమార్ మంగళవారం తన నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా అల్లిపురంలోని జెండా చెట్టు వద్ద ఉన్న శ్రీ విజయ దుర్గ ఆలయం నుంచి ప్రదర్శన చేపట్టారు. టర్నర్ చౌల్ట్రీ వద్దగల తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని, నిబంధనలను అనుసరించి నామినేషన్ పత్రాలను అసెంబ్లీ నియోజవర్గం రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.

అనకాపల్లి పట్టణంలో సాగుతున్న రామగంగాధర్ నామినేషన్ ర్యాలీ

అనకాపల్లి నుంచి గంగాధర్ నామినేషన్

అనకాపల్లి : కాంగ్రెస్ అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇల్లా రామ గంగాధర్ నామినేషన్ దాఖలు చేశారు. తొలుత పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. కాంగ్రెస్ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి వేగి వెంకటేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు గంటా శ్రీరామ్, నాయకులు డి.శ్రీనివాస్, డిడి.వరలక్ష్మి, చలపతి, సిపిఐ నాయకులు భద్రం, కె,శంకర్రావు, రాజాన దొరబాబు తదితరులు పాల్గొన్నారు. గుండాలు జంక్షన్‌లో ఉన్న రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో గంగాధర్ నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా రామచంద్ర థియేటర్ జంక్షన్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.

చెన్నయ్ ఎగ్మోర్, హతియాలకు ప్రత్యేక రైళ్లు

ప్రతి ఆదివారం రాత్రి 23.50 గంటలకు విశాఖపట్నం నుండి బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 14.35 గంటలకు హటియా చేరుకుంటుంది. 08556 హటియా,విశాఖపట్నం వేసవి ప్రత్యేక రైలు ఈనెల 29 నుండి జూన్ ఒకటో తేదీ వరకు ప్రతి సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు హటియాలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైళ్లు విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, రాయగడ, మునిగూడ, కేసింగ, టిట్లాగఢ్, బలంగీర్, బర్గర్, సంబల్‌పూర్, ఝర్సుగూడ రూర్కెలా మీదుగా ప్రయాణిస్తాయి.

పలు రైళ్ల రద్దు/ దారి మళ్లింపు

దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్‌లో భద్రతా పనుల దృష్ట్యా 17243 గుంటూరు–రాయగడ ఎక్స్‌ప్రెస్, 17267 కాకినాడ–విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్, 17268 విశాఖపట్నం–కాకినాడ ఎక్స్‌ప్రెస్ లను ఈనెల 29 నుండి వచ్చేనెల 26 వరకు, 17244 రాయగడ–గుంటూరు ఎక్స్‌ప్రెస్ ఈనెల 30 నుండి వచ్చేనెల 27 వరకు రద్దు చేసారు.

దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్‌లో భద్రతా పనుల కారణంగా 22643 ఎర్నాకులం–పాట్నా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 29 వచ్చేనెల 6, 13, 20 తేదీలలో, 12509 ఎస్ఎంవి బెంగళూరు–గౌహతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ వచ్చేనెల 1, 3 , 8, 10, 17, 22, 24 తేదీలలోనూ, 11019 సిఎస్‌టి ముంబై–భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 29, మే 1, 3, 4, 6, 8, 10, 11, 13, 15, 17, 18, 20, 22, 24, 25 తేదీల్లో సాదారణ మార్గమైన విజయవాడ–ఏలూరు– నిడదవోలు మీదుగా కాకుండా విజయవాడ– గుడివాడ– భీమవరం టౌన్– నిడదవోలు మీదుగా మళ్లించబడిన మార్గంలో నడుస్తాయి. అదేవిధంగా 18111 టాటా–యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ టాటాలో వచ్చేనెల 2, 9, 16 23 తేదీలలో, 12376 జసిదిహ్–తాంబరం ఎక్స్‌ప్రెస్ వచ్చేనెల 1, 8, 15,22, తేదిలలో 22837 హటియా–ఎర్నాకులం ఏసీ ఎక్స్‌ప్రెస్ ఈనెల 29, వచ్చేనెల 6 , 13, 20 తేదీలలో, 18637 హటియా–ఎస్ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ ఈనెల 30, వచ్చేనెల 5, 7, 12, 14, 19, 21 26 తేదీలలో, 12889 టాటా నగర్– ఎస్ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ వచ్చేనెల 3, 10, 17, తేదీలలో , 13351 ధన్‌బాద్–అలెప్పి బొకారో ఎక్స్‌ప్రెస్ ఈనెల 29 నుండి వచ్చేనెల 26 వరకు సాధారణ మార్గం అయిన నిడదవోలు–ఏలూరు–విజయవాడ మీదుగా కాకుండా మళ్లించిననిడదవోలు–భీమవరం టౌన్–గుడివాడ–విజయవాడ మీదుగా దారి మళ్లించిన మార్గంలో నడుస్తాయని ఈస్ట్‌కోస్టు రైల్వే అధికారులు వెల్లడించారు..

ఓటు సద్వినియోగంతో ప్రజాస్వామ్య పరిరక్షణ

ఆకాశవాణి ద్వారా ఓటర్లకు సందేశమిచ్చిన జిల్లా కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : వచ్చేనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం లాంటి ఓటు హక్కును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణను ప్రథమ కర్తవ్యంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున సూచించారు.. ఓటరు చైతన్యం, ఓటు ప్రాముఖ్యత, వినియోగం, హోం ఓటింగ్ విధానం, పోలింగ్ స్టేషన్ల వద్ద కల్పించిన వసతులు, ఎన్నికల నియమావళి అమలు తదితర అంశాలపై సిరిపురంలోని ఆల్ ఇండియా రేడియో ద్వారా జిల్లా కలెక్టర్ ఓటర్లకు సందేశమిచ్చారు. తొలిసారిగా ఓటు హక్కు పొందిన యువత జిల్లాలో సుమారు 60వేల మంది ఉన్నారని,. వారంతా ఉత్సాహంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలోని 1991 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. వయోవృద్ధులు, వికలాంగులకు పోలింగ్ కేంద్రాల్లో పత్యేక వసతులు, క్యూ లైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. వికలాంగులకు ఒకరి సాయంతో రావొచ్చన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం 85 ఏళ్లు దాటిన వృద్ధులకు, 40 శాతం వైకల్యం దాటిన వికలాంగులకు ఇంటి వద్ద నుంచే ఓటు వేసుకునేలా హోం ఓటింగ్‌విధానం అందుబాటులో ఉందన్నారు. దీనికి ఇప్పటివరకు 1500 పైచిలుకు దరఖాస్తులొచ్చాయని, వాటిని పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు..

మాట్లాడుతున్న కలెక్టర్ మల్లికార్జున

వేసవిని దష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాల వద్ద షామియానాలు, తాగునీరు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై జిల్లాలో ఇప్పటివరకు 58 ఘటనల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని. 68 మంది ఉద్యోగులపై చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలుకు 110 రకాల బృందాలను నియమించాం. వస్తు, ధన రూపంలో రూ.5.03 కోట్ల వరకు జప్తు చేశామన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకునే ఏర్పాట్లు చేశామని, ఫారం 12డిని సేకరిస్తున్నామన్నారు. వచ్చేనెల 5,6,7,8 తేదీల్లో ఫెసిలిటేషన్ కేంద్రాల్లో స్థానిక ఉద్యోగులు, బయట ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ సేవలందిస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఓటరు గుర్తింపు కార్డు లేకున్నా, కేంద్రం ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల కార్డులను చూపించి ఓటు వేయొచ్చని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో 67 శాతం పోలింగ్ నమోదైందని, ప్రస్తుత ఎన్నికల్లో 80 శాతానికి మించి ఓటింగ్ జరిగేందుకు ఓటర్లందరూ ముందుకు రావాలన్నారు. ఆకాశవాణి టాక్ షోలో డిఐపిఆర్ఓ ఎస్‌వి. రమణ, డివిజనల్ పిఆర్ఓ డి. నారాయణరావు, ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రాం హెడ్ పివి.రాంగోపాల్, ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ ఎన్.సుధాకర్ రెడ్డి, డ్యూటీ అధికారి సాంబశివరావు పాల్గొన్నారు.

వైభవంగా పోలమాంబ పండగ

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : పెదవాల్తేరు గ్రామదేవత కరకచెట్టు పోలమాంబ వార్షిక పండుగ మంగళవారం భక్తుల కోలాహలం మధ్య ఘనంగా జరిగింది. పెదవాల్తేరు, పరిసర 14 గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్,ఉత్సవ అధికారి కె.శిరీష, ఆలయ ఇఒ గాయత్రి, ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు చలువ పందిళ్లు, తాగునీరు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులకు ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చినవాల్తేరు పట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేసారు. 22న సోమవారం తోలేళ్ళ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈనెల 30న మంగళవారం మారువారం, వచ్చేనెల 4న శనివారం అన్నదానం నిర్వహిస్తామన్నారు. దేవస్థానం ఇఒ కె..గాయత్రి పర్యవేక్షణలో దేవస్థానం అర్చకులు అప్పలాచారి, చక్రవర్తి ఆచార్యులు, సుదర్శన శ్రీనివాస్, సిబ్బంది అప్పలరెడ్డి, నరేంద్ర ఏర్పాట్లు చేసారు.ఉత్సవ ఖర్చులకు పెదవాల్తేరు గ్రామ సేవా సంఘానికి రూ.8.5 లక్షలు ఇచ్చామని ఇఒ గాయత్రి తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పట్టా రమేష్‌బాబు, వ్యవస్థాపక సభ్యులు బొడ్డేడ వెంకటలక్ష్మి, దొడ్డి రమేష్, పీతల తాతారావు నాయుడు, పెంటకోట నూకరాజు, శ్రీదేవి, శ్రీలక్ష్మి, అఖిల పాల్గొన్నారు.

పోలమాంబ జాతరకు తరలివచ్చిన భక్తులు

IN THE HONOURABLE COURT OF THE I ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM O.S. No.416/2023

Between:
Sri. Mamidi Venkateswara Rao and another . . . Plaintiffs
And:
Smt. Gurkha Sridevi and 2 others ...Defendants
Notice to Defendants 1 to 3:
(1) Smt. Gurkha Sridevi W/o. Late G. Ramakrishna,
(2) Gurkha Teja S/o. Late G. Ramakrishna and
(3) Gurkha Yogeswara Rao S/o. Late G. Ramakrishna,
All are residents of D.No.30-12-7, Ranga veedhi, Dabagardens, Allipuram ward, Visakhapatnam and Flat No.7, Chinamushidivada, Jogilamba Bus Stop, Oxygen Defence Colony-2, Visakhapatnam-530051.

It is to inform you that the plaintiffs Sri. Mamidi Venkateswara Rao and Mamidi Sathya Sai jointly filed a Suit vide O.S. No.416/2023 against all of you on the file of Hon'ble I Additional Senior Civil Judge at Visakhapatnam and the Honourable court directed all of you to attend before this Honourable court on **10-05-2024 at about 10:30 am** in the morning, either in person or through an Advocate without fail for further proceedings failing which the matter will be decided by the Hon'ble court.

BERI THATHARAO
Advocate
HIG-II-113, Sagar Nagar, Visakhapatnam-45
Visakhapatnam, Cell No.6303406325
Date: 22-04-2024 6281714568

26న రంగసాయి నాటక గ్రంథాలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : దేశ నాటక రంగ చరిత్రలో మొట్టమొదటి నాటక గ్రంథాలయంగా అందరికీ సుపరిచితమైన విశాఖపట్నం రంగసాయి నాటక గ్రంథాలయం 12వ వార్షికోత్సవాన్ని నగరంలోని టిఎస్ఆర్ కాంప్లెక్స్‌లోని రంగసాయి నాటక గ్రంథాలయంలో ఈనెల 26న శుక్రవారం సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు బాదంగీర్ సాయి తెలిపారు. ఈ సందర్భంగా విశాఖలోనిరంగస్థల కళాకారులకు ఆత్మీయ సత్కారాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమ రథసారథిగా సీనియర్ జర్నలిస్టు నాగనబోయిన నాగేశ్వరరావు వ్యవహరిస్తారన్నారు.

కిడ్స్ గార్డెన్ పబ్లిక్ స్కూల్ జయకేతనం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ

పదో తరగతి ఫలితాల్లో ఉషోదయాలోని కిడ్స్ గార్డెన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. 18 మంది విద్యార్థులు ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని, వీరిలో హరప్రియకు 587, సిహెచ్ మీనాక్షికి 552 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ బి.సాయిలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కూల్ స్థాపించి పాతికేళ్లుగా ఉషోదయ ప్రాంతంలో అతి తక్కువ ఫీజులతో అత్యుత్తమ విద్యను అందిస్తున్నామన్నారు.

'పది' ఫలితాల్లో పలు విద్యా సంస్థల హవా

ప్రజాశక్తి-యంత్రాంగం

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పలు ప్రయివేటు విద్యా సంస్థలు తమ హవా కొనసాగించాయి.

శశి విద్యార్థుల ప్రతిభ

తగరపువలస : టెన్త్ ఫలితాల్లో తమ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారని సంగివలసలోని శశి విద్యా సంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ తెలిపారు. 600 మార్కులకు గాను వి.ప్రణతి 594, సిహెచ్.సాయిహన్షిత, ఎస్ హనుమఅఖిల్, వి.శ్రీదుర్గాహర్షిత, కె.జ్ఞాన అమృత 593 చొప్పున మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. 590 మార్కులుపైన 8 మంది, 580పైన 77 మంది, 570పైన 146 మంది, 550పైన 238 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. పరీక్షకు హాజరైన 362 మందికి 362 మంది (శతశాతం) ఉత్తీర్ణత సాధించారని వివరించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు చైర్మన్ వేణుగోపాలకృష్ణ, వైస్ చైర్మన్ మేకా నరేంద్రకృష్ణ, అకడమిక్ డైరెక్టర్ మేకా క్రాంతి సుధ అభినందనలు తెలిపారు.

సన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

భీమునిపట్నం : టెన్త్ ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు సన్ స్కూల్ కరస్పాండెంట్ కె శ్రీనివాస్ తెలిపారు. పరీక్షలు రాసిన 133 మంది కూడా ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మైలపల్లి రిషితశ్రీ 595 మార్కులు, బీసపు ప్రణతి 594, గుడ్ల హారిక 593 మార్కులు సాధించారని పేర్కొన్నారు. వీరందరినీ కరస్పాండెంట్ శ్రీనివాస్ అభినందించారు. ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు.

ఎస్ఆర్‌కెలో శతశాతం ఉత్తీర్ణత

చిట్టివలస శ్రీ రామకృష్ణా విద్యాలయం శత శాతం ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాలయం డైరెక్టర్లు ఎంవి.శివసాయికుమార్, ఎస్.ప్రసాదరావు తెలిపారు. పరీక్ష రాసిన 18 మంది కూడా ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. వీరంతా ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుల య్యారని తెలిపారు. షేక్ రజియా బేగం 593, ఐత్రి సూనా 588, ఎం.హర్షవర్ధన్ 585, ఎ.గుణ్వంత్ 575 మార్కులు సాధించారని పేర్కొన్నారు. వీరందరినీ డైరెక్టర్లు అభినందించారు.

మాలతాంబ విద్యార్థులతో యాజమాన్య ప్రతినిధులు

గ్లోబ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

మధురవాడ : మధురవాడ అయోధ్యనగర్ ది గ్లోబ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. సుంకరి వినయ్ 592 మార్కులు, కె.అనంతసాయి 576 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ లలిత తెలిపారు. ఏడుగురు 550 మార్కులపైబడి, 16 మంది 500 మార్కుల పైబడి మార్కులు సాధించారని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల కృషి పట్టుదలతో వంద శాతం ఉత్తీర్ణత సాధించామని స్కూల్ చైర్మన్ బివి.రావు తెలిపారు. సందర్భంగా 590 మార్కులు దాటిన విద్యార్థులకు స్కూల్ ఫీజు 100 శాతం రాయితీ ఇచ్చినట్లు ప్రకటించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ అనురాధ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'మాలతాంబ' ప్రభంజనం...

పిఎం పాలెం : క్రికెట్ స్టేడియం సమీపంలో ఉన్న మాలతాంబ విద్యానికేతన్10వ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించినట్లు ఎఒ ఆదిమూర్తి తెలిపారు. పి.చరణ్యసత్య 586, ఎన్.హాసిని 581, ఆర్.కీర్తన 576, బి.అమర్ శ్రీరామ్ 568 మార్కులు సాధించారని పేర్కొన్నారు. ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులకు మాలతాంబ విద్యానికేతన్ కరస్పాండెంట్ సునీల్ మహంతి అభినందనలు తెలియజేశారు. 586 మార్కులు సాధించిన టి.చరణ్యసత్యకు రూ.10 వేలు, 581మార్కులు సాధించిన ఎన్.హాసినికి రూ.5 వేలు, 576 మార్కులు సాధించిన ఆర్.కీర్తనకు పురస్కార బహుమతిని పాఠశాల అధినేత సునీల్ మహంతి అందజేశారు.

శశి విద్యార్థులు

VELAGALA PRANATHI
H.T.NO.2410102070
MARK: 594

CH S HANSHITHA
H.T.NO.2411111904
MARK: 593

K JNANA AMRUTHA
H.T.NO.2410101767
MARK: 593

S HANUMA AKHIL
H.T.NO.2410108229
MARK: 593

V S D VARSHITHA
H.T.NO.2410108902
MARK: 593

ఘనంగా పోలమాంబ మహోత్సవాలు

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 9వ వార్డు పరిధి కొండవాలు ప్రాంతం, సంజయ్‌గాంధీ కాలనీ, పెదగదిలి, చినగదిలి నార్త్ షిరిడీ ఆలయం ఆవరణల్లో ఉన్న పోలమాంబ అమ్మవారి మహోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే పెదగదిలి, చినగదిలి, ఆరిలోవ కాలనీ, ఆదర్శనగర్, రవీంద్రనగర్ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. మొక్కులు తీర్చుకున్నారు. సంజయ్‌గాంధీ కాలనీ, పెదగదిలి ప్రాంతాల్లో ఉన్న పోలమాంబ అమ్మవారిని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వార్డు కార్పొరేటర్లు అక్కరమాని రోహిణిరామన్, కోరుకొండ స్వాతిదాసు, టిడిపి ఎస్‌సి సెల్ నాయకులు బుడుమూరు గోవింద్ దర్శించుకున్నారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సింహగిరి కాలనీ పోలమాంబ అమ్మవారి ఆలయ ధర్మకర్త కంచుమూర్తి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆలయ కమిటీ అధ్యక్షులు ఒమ్మి రాజు, కార్యదర్శి తాతారావు, కంచుమూర్తి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు దగ్గరుండి పర్యవేక్షించారు.

శిరిడి సాయి ధ్యాన మందిర 6వ వార్షికోత్సవం

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి 5వ వార్డు పరిధి కొమ్మాది డ్రైవర్స్‌కాలనీలో ఉన్న శ్రీషిరిడి సాయి ధ్యాన మందిరం 6వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా భీమిలి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాసరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అతిథుల ద్వారా భారీ అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, సామాజిక, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో యువత అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, చిక్కాల విజయబాబు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, నాయకులు వాండ్రాసి అప్పలరాజు, మన్యాల సోంబాబు, నాగోతి వెంకట సత్యనారాణ, ఆలయ ధర్మకర్త రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

'ఉత్తరం'లో వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 50వ వార్డులో ఉత్తర నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెకె.రాజు ఇంటింటికీ వెళ్లి మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో ఎన్నడు లేనంతగా 50వ వార్డును అభివృద్ధి చేసినట్లు తెలిపారు. వార్డులో సుమారు రూ.18 కోట్లతో మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, కార్పొరేటర్ వి.ప్రసాద్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

బర్మా క్యాంపులో కార్యాలయం

జివిఎంసి 48వ వార్డు పరిధి బర్మా క్యాంపులో బొగ్గు శీను ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన వైసిపి ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని కెకె.రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో ఎన్ని పార్టీలు కలిసి కూటమిగా వచ్చినా వైసిపి ఫ్యాన్ గాలికి కొట్టుకుపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమురి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, నాయకులు నీలి రవి, వసంతల అప్పారావు, కర్రి రామారెడ్డి, రాజన్నగంగ రాజు, భూలోక్, చల్ల సత్యనారాయణరెడ్డి, పద్మ, హేమంత్, అప్పారావు పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు సమన్యాయం

50వ వార్డులో ప్రచారం చేస్తున్న కెకె.రాజు

ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు సమన్యాయం అందించేలా పాలన చేసిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని రాష్ట్ర దళిత క్రిస్టియన్ జెఎసి చైర్మన్ పెరిక వరప్రసాద్ అన్నారు. ఉత్తర నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెకె.రాజుతో కలిసి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికలలో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైసిపి బలబరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ పాస్టర్స్ ఫెడరేషన్ సెక్రటరీ జేమ్స్, వైసిపి నాయకులు, క్రిస్టియన్ లీడర్లు సుధాకర్ పాల్, హేమంత్ కుమార్, హనీ జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

'ఉత్తరం'లో పలు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా జాతీయ క్రికెటర్ జివివిఎస్ కమలాకరరావు మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో తనకు గుర్తింపు ఉందని, ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. 2014లో జై సమైక్యాంధ్ర పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేశానని చెప్పారు. ప్రతి వార్డులో ఉన్న ప్రజలను కలిసి తన గెలుపునకు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు తెడ్డు రాందాస్, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ చిన్నబాబు, ఎం.జోగారావు తదితరులు పాల్గొన్నారు

టిడిపి, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థి నామినేషన్

ఉత్తర నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమరి అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు మంగళవారం నామినేషన్ వేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటవుతుందని చెప్పారు. తను నామినేషన్‌కు వచ్చిన టిడిపి, జనసేన, బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ కూటమి అభ్యర్థి ఎం.శ్రీభరత్, జనసేన నాయకులు పసుపులేటి ఉషాకిరణ్, బొడ్డేపల్లి రఘు తదితరులు పాల్గొన్నారు.

చిన్నాపురంలో ఓటర్లతో మాట్లాడుతున్న స్వతంత్ర అభ్యర్థి నాగమణి

స్థానికులకు అవకాశం ఇవ్వండి

- స్వతంత్ర అభ్యర్థి నాగమణి

ప్రజాశక్తి -పద్మనాభం : స్థానికులకు ఒక అవకాశం ఇవ్వాలని భీమిలి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న నాగోతి నాగమణి ఓటర్లను కోరారు. తాను పుట్టి పెరిగింది తగరపువలస అని, వివాహం వల్ల మధురవాడలో నివసిస్తున్నానని ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. గత 15 సంవత్సరాలుగా మన నియోజకవర్గాన్ని స్థానికేతురులు పరిపాలన సాగిస్తున్నారని, దీనివల్ల నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని విమర్శించారు. స్థానికేతరుకు మన సమస్యలు పట్టవన్నారు. స్థానికి సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి కోసం స్థానికులను ఓటు వేసి గెలిపించాలని కోరారు. మండలంలోని చిన్నాపురం నేరెళ్లవలస కొయ్యిపేట, ఆనందపురం గ్రామాల్లో మంగళవారం ఆమె పర్యటించారు.

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం సొంత్యాం సబ్‌స్టేషన్ 11కెవి, మామిడిలోవ, 11కెవి సొంత్యాం ఇండస్ట్రియల్ లైన్ నిర్వహణ నిమిత్తం బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆపరేషన్-3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పొలాంకి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు రామవరం, సొంత్యాం, జిఎస్.అగ్రహారం, గండిగుండం, మామిడిలోవ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

పఠనాసక్తిని పెంపొందించాలి

ప్రజాశక్తి-విశాఖపట్నం : పుస్తక పఠనాసక్తిని నేటి తరం యువతలో పెంపొందించాలని ఏయూ డాక్టర్ విఎస్.కృష్ణా గ్రంథాలయం గౌరవ గ్రంథాలయాధికారి ఆచార్య పి.వెంకటేశ్వర్లు అన్నారు. ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏయూ గ్రంథాలయంలో ఎస్ఆర్.రంగనాథన్, రవీంద్రనాథ్‌ఠాగూర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆచార్య వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పుస్తకం నుంచి లభించే జ్ఞానం వ్యక్తి వికాసానికి దోహదపడుతుందన్నారు. దీని ఆవశ్యకతను గుర్తించి, విద్యార్థులకు వివరించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఆర్.రంగనాథన్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వెంకటేశ్వర్లు తదితరులు

ప్రజాశక్తి
www.prajasakti.com
విశాఖ, అనకాపల్లి
బుధవారం
24 ఏప్రిల్ 2024

కలం మాట



ఎన్నికలొచ్చాయి..!

ఎన్నికలు వచ్చాయి
సంరంభం తెచ్చాయి
నాయకుల ప్రగల్భాలు
తేలిపోయే రోజులొచ్చాయి
వాగ్యుద్ధాలలో మితి లేకుండా
అవాకులు
చవాకులు పేల్చుకుంటూ
వదరుకుంటూ, తిట్టుకుంటూ
వ్యంగ్యబాణాలు విసురుకుంటూ
ఇదేం 'ప్రజాస్వామ్యం' అనిపించేలా
స్వావలంబన స్ఫూర్తి కనిపించేలా
స్వార్థపూరిత ప్రసంగాలతో
సానుకూలత లేని సంకల్పాలతో
వచ్చారు వచ్చారు
పోరాట యోధులు
మన ఆమోదం
కోసం ప్రజా నాయకులు

- టి.శోభారాణి,
మొబైల్ : 8466807875

పలువురు నామినేషన్లు దాఖలు

విశాఖ తూర్పు నియోజకవర్గం ఆర్‌ఒకు నామినేషన్ పత్రం ఇస్తున్న మాతే సురేష్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్, అనకాపల్లి విలేకరులు : విశాఖ పార్లమెంటు స్థానానికి ఆరో రోజు మంగళవారం మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. నవతరం పార్టీ నుంచి గండికోట రాజేశ్, కాంగ్రెస్ నుంచి పులుసు సత్యనారాయణరెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా మల్ల శ్రావణి తమ నామినేషన్లను రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ మల్లికార్జునకు అందజేశారు. ప్రజాశాంతి పార్టీ అభ్యర్థి కెఎ.పాల్ రెండోసెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు. డిఆర్‌ఒ కె.మోహన్‌కుమార్ పాల్గొన్నారు. అనకాపల్లి పార్లమెంట్ స్థానానికి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున కర్రి విజయలక్ష్మి నామినేషన్ దాఖలు చేశారు

విశాఖ జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలకు మంగళవారం 18మంది అభ్యర్థులు 23 నామినేషన్లను దాఖలు చేశారు. భీమిలి అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థులుగా చొప్పల్లి శరవణ్ గణేష్, బావిశెట్టి రమణబాబు, విశాఖ తూర్పు నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థులుగా శివరామకష్ణ అనగాని, డాక్టర్ మాతే సురేష్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులు భాస్కరరెడ్డి, కె.మయూర్ అశోక్‌లకు సమర్పించారు. విశాఖదక్షిణ నియోజకవర్గం వైసిపి అభ్యర్థిగా జె.బిపిన్ కుమార్‌జైన్,కాంగ్రెస్ అభ్యర్థిగా వాసుపల్లి సంతోష్‌కుమార్, ఉత్తర నియోజకవర్గం బిజెపి తరపున పెనుమత్స విష్ణుకుమార్‌రాజు, పెనుమత్స శ్యామలా దీపిక, కాంగ్రెస్ తరపున వి.వి.యస్.కమలాకరరావు, రామారావు లక్కరాజు, బిఎస్‌పి తరపున పెద్దాడ కనక మహాలక్ష్మీ నామినేషన్లను వేశారు. పశ్చిమంలో ఎస్‌పి అభ్యర్థిగా రవికుమార్ వెలగాడ, బిఎస్‌పి తరపున అతుకుంశెట్టి రామచంద్రరావు, స్వతంత్ర అభ్యర్థిగా మండపాటి శ్రీనివాసరాజు నామినేషన్లను దాఖలు చేశారు. గాజువాక సిపిఎం నుంచి మైలవరపు రాంబాబు, స్వతంత్ర అభ్యర్థిగా సీమకుర్తి శ్రీనివాసరావు, పెందుర్తి స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి పిరిడి భగత్, స్వతంత్ర అభ్యర్థిగా పొన్నాడ అప్పలనాయుడు నామినేషన్ వేశారు.

అనకాపల్లి జిల్లాలో. ఆరు అసెంబ్లీ స్థానాలకు 14 మంది నామినేషన్లు దాఖలయ్యాయి. చోడవరం కాంగ్రెస్ అభ్యర్థిగా జగత శ్రీనివాసరావు, మాడుగుల టిడిపి అభ్యర్థిగా బండారు సత్యనారాయణ మూర్తి, అనకాపల్లి అసెంబ్లీకి జైభారత్ నేషనల్ పార్టీ తరపున కనిశెట్టి సురేష్‌బాబు, కాంగ్రెస్ తరపున ఇళ్ల రామ గంగాధరరావు, అవినాష్ ఇళ్ల, పిరమిడ్ పార్టీ తరపున పొలమరశెట్టి అంబికాదేవి, ఇండిపెండెంటుగా వి.వి.రామచంద్రరావు నామినేషన్లు దాఖలు చేశారు. ఎలమంచిలిలో జనసేన తరపున రవికుమార్ సుందరపు, కాంగ్రెస్ తరపున తనకాల అనంత రామ నర్సింగరావు, పాయకరావుపేటలో టిడిపి అభ్యర్థిగా వంగలపూడి అనిత, ఇండిపెండెంటుగా యేసయ్య బూరి, నర్సీపట్నంలో వైసిపి తరపున ఉమాశంకర్ గణేష్, కళావతి పెట్ల, ఇండిపెండెంట్‌గా బయపురెడ్డి భద్రాచలం నామినేషన్లు దాఖలు చేశారు.

సుగర్స్ పీక నులిమిన పాలకులు

జిల్లాలోని సహకార చక్కెర ఫ్యాక్టరీలకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏర్పడిన ముప్పు, వైసిపి ప్రభుత్వంలోనూ తప్పలేదు. గత ఎన్నికల వరకు రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులకు గోవాడ సుగర్ ఫ్యాక్టరీ ఆధునికీకరణ, తుమ్మపాల సుగర్స్ పునరుద్ధరణ అంశాలు అజెండాగా వుండేవి. ఈ పార్టీ నాయకులు ఈ ప్రాంత పర్యటనకు, ప్రచారానికి వచ్చినప్పుడు సుగర్ ఫ్యాక్టరీల విషయం విస్మరించి వెళ్లని పరిస్థితి వుండేది. ఈ ఎన్నికల నాటికి మూతబడిన తుమ్మపాల, ఏటికొప్పాక, తాండవ పునరుద్ధరణ ఊసుగానీ, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ ఆధునికీకరణ విషయాన్ని అటు టిడిపి, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థులు గానీ, ఇటు వైసిపి అభ్యర్థులెవరూ ఇవ్వడం లేదు.

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

- ఫ్యాక్టరీల ఆధునికీకరణపై మాట తప్పిన ప్రభుత్వాలు
- పునరుద్ధరణ ఊసెత్తని ప్రధాన పార్టీలు
- అభ్యర్థులకు పట్టని చెరకు రైతుల సమస్యలు

ప్రస్తుత ఎన్నికల్లో కడపకు చెందిన అనకాపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థి సిఎం రమేష్ మినహా, మిగిలిన అభ్యర్థులందరూ ఈ ప్రాంతానికి చెందిన వారే. అందరూ వ్యవసాయ నేపథ్యమున్న వారు, గ్రామీణ వ్యవసాయ కుటుంబాలతో సంబంధమున్నవాళ్లు. రైతుల సాదకబాధలు తెలిసిన వారు. సిఎం రమేష్‌లా పారిశ్రామికవేత్తలు కాదు.

తుమ్మపాల వివి.రమణ సుగర్ ఫ్యాక్టరీ

అయినా సహకార సుగర్ ఫ్యాక్టరీల ఆధునికీకరణ, అవసరాలపై నోరువిప్పడం లేదు. ఫ్యాక్టరీలను కాపాడుకోవాలన్న ఆలోచన నుంచి, వాటిని వదిలించుకొని స్థిరాస్తులను స్వాధీనం చేసుకోవాలన్న స్థితికి ప్రభుత్వాలు దిగజారడంతో సుగర్ ఫ్యాక్టరీల పురోగతి దెబ్బతింది. వరి తరువాత చెరకు పంట ఈ ప్రాంతంలో ఎక్కువగా సాగులో వుండేది. ఫ్యాక్టరీల క్రషింగ్ ప్రభుత్వం ఆపేయడంతో చెరకు సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది.

2016-17, 2017-18లో తుమ్మపాల సుగర్స్ క్రషింగ్ నిలిపివేసిన టిడిపి ప్రభుత్వం, చెరకు రైతులను ఆకట్టుకొనేందుకు ఎన్నికల ముందు, 2018-19 సీజన్‌లో ఫ్యాక్టరీ తెరిచింది. 2019-20 సీజన్‌లో తుమ్మపాల, 2021-22 సీజన్ నుంచి ఏటికొప్పాక, తాండవ సుగర్ ఫ్యాక్టరీల క్రషింగ్ ప్రభుత్వం ఆపేసింది. ఈ నాటికీ ఫ్యాక్టరీలు తెరుచుకోలేదు. టిడిపి కాలంలో తుమ్మపాల మూతపడగా, ఏటికొప్పాక, తాండవ సుగర్ ఫ్యాక్టరీల క్రషింగ్ వైసిపి ప్రభుత్వం ఆపేసింది. కూటమి, వైసిపిలో ఏ పార్టీ వచ్చినా రైతు కష్టం తీరడం లేదు. రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మక ఏటికొప్పాక, తాండవ సుగర్ ఫ్యాక్టరీల మూసివేత, రైతు, కార్మిక కుటుంబాలకు కొత్త సమస్యలు తెచ్చిపెట్టింది. జిల్లాలోని నాలుగు సహకార చక్కెర ఫ్యాక్టరీలలో గోవాడ సుగర్ ఫ్యాక్టరీ ఒడిదుడుకుల మధ్య నిలబడివుంది. సహకార రంగ చక్కెర ఫ్యాక్టరీలను వదిలించుకోవాలనే ప్రభుత్వ దుర్బుద్ధితో గోవాడ సైతం ఎంతోకాలం మనుగడ సాగించేలా కనబడడం లేదు.

చెరకుకు గిట్టుబాటు ధర చెల్లించకపోవడం, ప్రోత్సాహక ధర ఇవ్వకపోవడం, ఫ్యాక్టరీకి సరఫరా చేసిన చెరకు రైతుకు సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో చెరకు సాగుపై రైతుకు ఆసక్తి తగ్గింది. క్రషింగ్‌కు సరిపడా చెరకు

లేదని సాకుచూపి తాండవ, ఏటికొప్పాక ఫ్యాక్టరీల క్రషింగ్ ఆపేసింది. దేశంలో మొట్టమొదట 1932లో ఏటికొప్పాక చెరకు ఫ్యాక్టరీ ఏర్పడింది. రోజుకు 70 టన్నుల క్రషింగ్ స్థాయి నుంచి 3,500 టన్నుల క్రషింగ్ సామర్థ్యానికి చేరింది. ఒక్కొక్క సీజన్‌లో 2లక్షల 80 వేల టన్నుల క్రషింగ్ చేసిన ఖ్యాతి ఏటికొప్పాక ఫ్యాక్టరీకి వుంది. 10.60 శాతం రికవరీతో రాష్ట్రంలోని సహకారరంగ ఫ్యాక్టరీలో ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రభుత్వ ప్రోత్సాహం లేక చెరకు సాగుపై రైతుల నిరాసక్తత, అనివార్య పరిస్థితుల్లో ఇతర పంటలవైపు మళ్లాల్సివచ్చింది. 1962లో ఏర్పడ్డ తాండవ సుగర్ ఫ్యాక్టరీ 2006-07 వరకు సాఫీగా సాగింది. 1935లో 50 టన్నుల క్రషింగ్ సామర్థ్యంతో ఏర్పడి, వెయ్యి టన్నుల సామర్థ్యానికి తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ వెళ్లింది. ఈ ఫ్యాక్టరీ డిస్టలరీ యూనిట్‌ను ప్రభుత్వాలు దెబ్బతీశాయి. చెరకు సీజన్ తరువాత స్థానికులకు ఉపాధి కల్పించాలన్న ఆలోచనతో ప్రభుత్వ మందుల కంపెనీ ఐడిపిఎల్ సహకారంతో తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీలో పారాసిటమాల్ సహా మరో రెండు ట్యాబ్లెట్లు తయారుచేసేవారు. ప్రభుత్వ ఆస్పత్రులకు ఇక్కడ నుంచే మందులు సరఫరా అయ్యేవి. ప్రభుత్వాల సహకారలేమితో మందుల తయారీ ఆగిపోయింది. ఆ తరువాత సుగర్ ఫ్యాక్టరీని నిర్వీర్యం చేసింది. పంచదార అమ్మకాలపై ఆంక్షలు కేంద్రం విధించడంతో చెరకు ఫ్యాక్టరీలకు కష్టాలు ఆరంభమయ్యాయి. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన ప్రోత్సహకధర వంటివి చెల్లించకపోవడం, ఫ్యాక్టరీలను ఆధునికీకరించకపోవడంతో తుమ్మపాల, తాండవ, ఏటికొప్పాక ఫ్యాక్టరీలు దెబ్బతిన్నాయి. జిల్లాలోని నాలుగు సహకార చక్కెర ఫ్యాక్టరీల పరిధిలో లక్ష ఎకరాలకుపైగా చెరకు పంట సాగయ్యేది. తుమ్మపాల, ఏటికొప్పాక, తాండవ సుగర్ ఫ్యాక్టరీల క్రషింగ్ ప్రభుత్వం నిలిపివేయడంతో 14వేల ఎకరాలకు పడిపోయింది.

పెట్టుబడి ఖర్చుకు యాభై శాతం

మూతబడిన తాండవ సుగర్ ఫ్యాక్టరీ

కలిపి రైతు పంటకు ధర నిర్ణయించి చెల్లించాలని డాక్టర్ స్వామినాథన్ కమిటీ చేసిన సిఫార్సులను ఈ ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. పెరుగుతున్న పెట్టుబడులు ఖర్చులు భరించలేక, పంటకు గిట్టుబాటు ధర లేక, చివరకు రైతాంగం చెరకు సాగుకు దూరమైంది.

ఏటికొప్పాక సుగర్ ఫ్యాక్టరీ

ఓటేయండి ... ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి



'నీ ఓటు నీ భవిష్యత్'పై అభిప్రాయం వ్యక్తం చేస్తున్న విద్యార్థిని

ఓటర్ల చైతన్యంపై విద్యార్థులు, యువతకు అవగాహన

ప్రజాశక్తి- విశాఖపట్నం : కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అధీనంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సిబిసి) ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ విశాఖ మహిళా డిగ్రీ కాలేజీలో ఓటర్ల అవగాహన సదస్సుకు విశేష స్పందన లభించింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో వ్యవస్థీకృత ఓటర్ల విద్య, ఓటర్ల భాగస్వామ్యం కార్యక్రమం (స్వీప్) ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, సిబిసి రాష్ట్ర అధనపు డైరెక్టర్ జనరల్ రాజేంద్ర చౌదరి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యదేశమైన భారత్‌లో ఎన్నికల ప్రక్రియలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ఎన్నికల సంఘం అర్హులైన వారందరినీ ఓటర్లుగా నమోదుకు పెద్దఎత్తున కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఓటు హక్కు పొందినవారంతా దాన్ని వినియోగించుకోవాలన్నారు.. ఓటింగ్ శాతం పెరగడానికి యువత ముందుకు రావాలన్నారు.

స్వీప్ జిల్లా నోడల్ అధికారి, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.రామారావు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఓటర్ల అవగాహనకు వివిధ బృందాలతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సిబిసి సహాయ సంచాలకుడు షఫి మహమ్మద్ మాట్లాడుతూ ఓటింగ్ శాతం పెరగడానికి యువత కృషి చేయాలని, పటిష్ఠమైన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాలేజీ వైస్ ప్రిన్సిపల్ వై లక్ష్మి, స్వీప్ టీం అధికారులు పుష్పరాజం, పోలినాయుడు, విశాఖ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు బాలకృష్ణ, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి విమల ప్రచారం

ప్రచారం చేస్తున్న పశ్చిమ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి విమల

ప్రజాశక్తి -గోపాలపట్నం : జివిఎంసి 89వ వార్డు చంద్రనగర్, 92వ వార్డు లక్ష్మీనగర్‌లో ఇండియా ఫోరం బలపర్చిన విశాఖ పశ్చిమ నియోజకవర్గ సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి అత్తిలి విమల మంగళవారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వరంగ పరిశ్రమలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి, దాని మిత్రపక్షాలు టిడిపి, జనసేన అభ్యర్థులను ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థులకు పట్టం కట్టాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు బిజెపి తెరలేపిందని, దాని పరిరక్షణకు కృషి చేయాల్సిన రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం బిజెపికి వంతపాడుతూ విశాఖ ప్రజానీకాన్ని మోసం చేస్తున్నారని విమర్శించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న వామపక్ష అభ్యర్థుల విజయం నేడు అవశ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం గోపాలపట్నం కార్యదర్శి బలివాడ వెంకట్రావు, సిపిఎం నాయకులు ఆర్.శ్రీనివాసరావు, విజయలక్ష్మి, పాలమ్మ, కాంతం, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సత్యనారాయణ, ఎస్‌కె రెహమాన్, ఆర్.శ్రీనివాసరావు, నాయకులు ఎమ్‌డి బేగం, అచ్యుతరావు, లక్ష్మణరావు, పుష్ప, దేవుడమ్మ, సత్యనారాయణ, బాను, దుర్గా పాల్గొన్నారు.

చంద్రనగర్ మార్కెట్‌లో ప్రచారం చేస్తున్న విమల

కోలాహలంగా గణేష్ నామినేషన్

ఆర్‌ఒ జయరామ్‌కు నామినేషన్ పత్రం ఇస్తున్న వైసిపి అభ్యర్థి ఉమాశంకర్ గణేష్

ప్రజాశక్తి-అనకాపల్లి డెస్క్ : నర్సీపట్నం అసెంబ్లీ వైసిపి అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేష్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. తన క్యాంపు కార్యాలయం నుంచి పెద్దసంఖ్యలో కార్యకర్తలతో ర్యాలీగా బయలుదేరి పెదబొడ్డేపల్లి, శ్రీకన్య జంక్షన్, శారదానగర్, వైజంక్షన్, పెద్ద చెరువు, అబీద్ సెంటర్ మీదుగా ఆర్‌డిఒ కార్యాలయం వరకు నామినేషన్ ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి జయరాంకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తాను గెలిస్తే నర్సీపట్నం నియోజకవర్గానికి ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉంటానని, అదే తెలుగుదేశంఅభ్యర్థి అయ్యన్నపాత్రు గెలిస్తే నలుగురు ఎమ్మెల్యేలు పాలిస్తారన్నారు. అయ్యన్నపాత్రుడుని కలవాలంటే ఇద్దరు కొడుకులు, సతీమణిని కలవాలని, వారందరికీ నచ్చితేనే పనులు అవుతాయన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే రౌడీ రాజకీయాలు ఉండవని చెప్పానని, అదే జరిగిందన్నారు నర్సీపట్నం డివిజన్‌లో వైద్య కళాశాల, నియోజకవర్గంలో రూ. 1700తో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించాననారు. కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ ఎంఎసి చైర్మన్ భాస్కరనాయుడు, వైసిపి శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

నేడు వైసిపి అభ్యర్థి మలసాల నామినేషన్

ప్రజాశక్తి - కశింకోట : అనకాపల్లి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. బుధవారం ఉదయం 9 గంటలకు అనకాపల్లి వైసిపి కార్యాలయం నుండి బైక్ ర్యాలీగా రింగ్ రోడ్డు జంక్షన్, 4 రోడ్డు జంక్షన్, మీదుగా గుండాల జంక్షన్ ఆర్‌డిఒ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ దాఖలు చేయనున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

నేటి నామినేషన్‌కు తరలిరండి

ప్రజాశక్తి- చోడవరం : చోడవరం నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బుధవారం నామినేషన్ వేస్తున్న తనకు మద్దతుగా నియోజకవర్గంలో వైసిపి ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కరణం ధర్మశ్రీ కోరారు. బుధవారం ఉదయం 9 గంటలకు జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నుండి కాంప్లెక్స్ మీదుగా తాసిల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లడం జరుగుతుందని, ఉదయం 9 గంటలకు కాలేజీ గ్రౌండ్‌కు చేరుకోవాలని పేర్కొన్నారు.

నాగమ్మను దర్శించుకున్న భరత్‌కుమార్

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ మంగళవారం అనకాపల్లి, శారదా నది తీరాన, పాత బర్మా కాలనీ లో ప్రసిద్ధి చెందిన శ్రీ మానసా నాగమ్మ తల్లి పండుగ మహోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. వీరిని ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామ్ రాజు, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

200 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- అచ్యుతాపురం : మండలంలోని చౌడపల్లి గ్రామంలో చోడమాబిక అమ్మవారి పండగ సందర్భంగా స్థానిక శ్రీవిష్ణు హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని రామన్నపాలెం గ్రామ సర్పంచ్ గర్నిరెడ్డి నాయుడు బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అడిగర్ల సుధీర్, డాక్టర్ సందీప్, డాక్టర్ సత్య తదితరులు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో కర్రి రమణ, రెడ్డి గణేష్, కూండ్రపు నాయుడు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

ప్రజాశక్తి-అనకాపల్లి : కసింకోట పిహెచ్సి పరిధి పిసినికాడ సచివాలయం బిఆర్‌టి కాలనీలో మంగళవారం విలేజ్ హెల్త్ క్లినిక్ ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. కసింకోట వైద్యాధికారి ఎన్ తిరుపతి రావు, గైనిక్ సర్జన్ మానస, జెనరల్ ఫిజిషియన్ సురేష్, అప్తాల మిక్ పావని రోగులకు 496 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారులు సత్యనారాయణ, పరమానందరావు, సత్యవతి విజయలక్ష్మి, పారామెడికల్ సిబ్బంది ఆశాలు పాల్గొన్నారు.

టెన్త్‌లో మదర్ పబ్లిక్ స్కూల్ జయభేరి

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలోని మదర్ పబ్లిక్ స్కూల్ 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో జయభేరి మోగించింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కె రమణ మాట్లాడుతూ తమ పాఠశాల నుండి 50 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా శత శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఎల్.అనూష 590 మార్కులు సాధించి మండలంలోని ప్రథమ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. ఈ సందర్భంగా అనూషను పాఠశాల సిబ్బంది అభినందించారు. కె.లికిత 575, సిహెచ్. యమున 574, యు.నిరోష 572 మార్కులు సాధించారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : అచ్యుతాపురం మండల సమదాయంలో మంగళవారం గ్రామ సర్పంచ్ కూండ్రపు విమల నాయుడు ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని అచ్యుతాపురం సిఐ ఎం బుచ్చిరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండుటెండలో మండల కేంద్రానికి అధికారిక పనుల నిమిత్తం రాకపోకలు సాగించే వారికి దాహం తీర్చడానికి ఈ చలివేంద్రం చాలా ఉపయోగపడుతుందని చెప్పారు.

పారిపల్లెమ్మ, చోడమాంబ దేవతలకు పూజలు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని చీమలపల్లి, హరిపాలెం, చౌడపల్లి గ్రామాలలో మంగళవారం పారిపల్లెమ్మ, చోడమాంబిక ఆలయాలలో ఆయా దేవతలకు మంగళవారం ఘనంగా పూజలు చేశారు. చీమలపల్లి గ్రామంలో జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ పూజలు నిర్వహించారు. చోడమాంబిక ఆలయంలో గ్రామ సర్పంచ్ గండిబోయిన భాను వెంకట్ పూజలు చేశారు. ఆయా ఆలయాల వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ఎన్నికల నియమావళి అతిక్రమణలను తెలియజేయండి

ఎంసిసి నోడల్ అధికారి బి.ప్రసాద్

ప్రజాశక్తి-అనకాపల్లి

సార్వత్రిక ఎన్నికలలో నియమావళిని సంపూర్ణంగా అమలు చేసేందుకు ప్రజలు కూడా సహకరించాలని ఎంసిసి నోడల్ అధికారి బి.ప్రసాద్ కోరారు. నియమావళి అమలుకు ఫ్లెయింగ్ స్క్వాడ్ టీమ్‌లు జిల్లా అంతటా నిరంతరం నిఘా పెట్టి వీడియోలు తీస్తున్నట్లు ఆయన చెప్పారు. పోలీసు, ఎక్సైజ్ అధికారులు నిరంతరం నిఘాలో సారా, గంజాయి, మత్తు పదార్థాలు పట్టుబడుతున్నాయని తెలిపారు. ఎక్కడైనా నియమావళి ఉల్లంఘనలు జరుగుతున్నట్లు, లేదా జరిగే అవకాశం ఉన్నట్లు తెలిసిన వెంటనే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08924 226599కు ఫోన్ చేయాలని కోరారు. ఫోన్ కాల్ అందుకున్న వెంటనే ఫ్లెయింట్ స్క్వాడ్ టీమ్‌లు రంగంలోనికి దిగుతాయని చెప్పారు. అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీల నిర్వహణ, నిషిద్ధ ప్రాంతాలైన ప్రార్థనా స్థలాలలో, కులాలు, మతాల వారీగా సమావేశాలు నిర్వహించడం, కానుకలు అందజేయడం, విలువైన ఆభరణాలు, ఉపకరణాలు పంచడం, ప్రలోభాలకు, ఆకర్షణలకు గురిచేయడం వంటి చర్యలు ఎవరు చేపట్టినా వెంటనే తెలియజేయాలని కోరారు. డబ్బు, సారా, గంజాయి వంటి మత్తు పదార్థాలు నిల్వ చేయడం లేదా సరఫరా చేయడం నేరమని, వాటి ఆచూకీ తెలిసిన తక్షణం ఫోన్ చేయవచ్చని పేర్కొన్నారు. అనుమతి లేని బ్యానర్లు, హోర్డింగ్‌లు, కరపత్రాలు, గోడపత్రికలు, ఫ్లెక్సీలు నిషిద్ధమని చెప్పారు. ఈ నేపథ్యంలో బాధ్యతగల పౌరులందరూ వారి దృష్టికి వచ్చిన, గుర్తించిన అతిక్రమణలు గూర్చి వెంటనే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08924 226599 కు తెలియజేయాలని కోరారు.

ఎక్కువ నగదు, విలువైన వస్తువులతో ప్రయాణించొద్దు

ప్రజాశక్తి- అనకాపల్లి

జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో వున్నందున ఎక్కువ మొత్తంలో నగదు, విలువైన ఆభరణాలు వస్తువులతో ప్రయాణాలు చేయవద్దని గ్రీవెన్స్ కమిటీ కన్వీనర్ ఎల్.డి.యం. సత్యనారాయణ తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు, కమిటీ ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి టీమ్‌ల వారిచే సీజ్ చేయబడిన ఏ పార్టీకి చెందని ప్రజలు తమ అవసర నిమిత్తం తీసుకు వెళ్తున్న నగదు, వస్తువులు, తగిన ఆధారాలతో ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయని కేసులు మాత్రమే ఈ కమిటీ విచారణ చేస్తుందని చెప్పారు. ప్రజలు ఈ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుని తమ అవసర నిమిత్తం ముఖ్యమైన వాటినే తీసుకువెళ్లాలని కోరారు. పట్టుబడిన సొమ్ము, వస్తువుల పై తగిన ఆధారాలు చూపించి టీమ్‌ల వారిచే స్టేట్ మెంట్ చేయించుకోవాలన్నారు. పిదప జిల్లా గ్రీవెన్స్ కమిటీని సంప్రదించాలన్నారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ (ఫోన్ నెంబర్ 92901 29847) తెలిపారు.

ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాల సి ఎస్ ఐ విద్యార్థి చాప్టర్‌తో కలిసి ఆంగ్ల విభాగం విలియం షేక్స్‌పియర్ జయంతి, వర్ధంతి పురస్కరించుకొని మంగళవారం ఆంగ్ల భాషా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్ ఆంగ్ల భాష ప్రసిద్ధ నాటక రచయిత, షేక్స్పియర్ ఆధునిక ఆంగ్లంపై గణనీయమైన ప్రభావాన్ని చూపాడన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠ రావు ప్రపంచ సహకారం, దౌత్యానికి ఆంగ్లం ఒక ముఖ్యమైన సాధనంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి ఉత్తమ వక్తలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ స్టూడెంట్ చాప్టర్ కౌన్సిలర్ డాక్టర్ కె. సుజాత, కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ పివి మురళి, హెచ్‌ఓడి, బేసిక్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ డాక్టర్ పి.పవిత్ర, ఇంగ్లిష్ ఫ్యాకల్టీ ఎం. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : మండలంలోని దిబ్బిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగాగా విలియం షేక్స్పియర్ చిత్రపటానికి హెచ్ఎం సత్యారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షేక్స్పియర్ ఆంగ్ల కవిగా నాటక రచయితగా, నటుడుగా విభిన్న పాత్రల్లో ప్రాచుర్యాన్ని పొందారని తెలిపారు. విద్యార్థుల్లో ఇంగ్లీష్ లాంగ్వేజ్ పట్ల భయం పోగొట్టడానికి స్కిట్ల రూపంలో, నాటకీయంగా, రోల్ ప్లే రూపంలో ఆంగ్ల ఉపాధ్యాయులు పద్మావతి, గౌరిభాయ్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల ప్రమీల, అప్పారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

షేక్స్పియర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న టీచర్లు

కార్మికుని కుటుంబానికి రూ.20 లక్షల చెక్కు అందజేత

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని బయ్యవరం వద్ద గల సాగర్ సిమెంట్ కంపెనీలో పనిచేసిన కార్మికుడు ఒమ్మి శ్రీను గతేడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో కంపెనీ జిపిఎస్ కింద మంజూరైన రూ.20 లక్షల బీమా చెక్కును శ్రీను కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సాగర్ సిమెంట్ కంపెనీ ప్రతినిధులు శ్రీనివాసరావు, పాండురంగారావు, గొల్లవిల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వేసవిలో తరగతులు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి- కె.కోటపాడు : వేసవి సెలవుల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఏ విధమైన తరగతులను నిర్వహించినా చర్యలు తీసుకుంటామని ఎంఈఓలు కె.సత్యనారాయణ, డివిడి ప్రసాద్ స్పష్టం చేశారు. మండలంలోని గొల్లలపాలెం కేజీబీవీ పాఠశాలను మంగళవారం వారు పరిశీలించారు. ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల్లో కేజీబీవీ పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణత సాధించినందుకు పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బందిని ఎంఈవోలు ఇద్దరూ అభినందించారు. వేసవి సెలవుల్లో విద్యాశాఖ తయారుచేసిన ప్రణాళిక ప్రకారం ఉపాధ్యాయుల అమలు చేయాల్సిందిగా కోరారు. విద్యార్థులు తల్లిదండ్రులచే వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి విద్యార్థులచే ప్రతి నిత్యం కృత్యములు నిర్వహించాలని సూచించారు. వ్యాయామ ఉపాధ్యాయులచే సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆసక్తి ఉన్న ఆటలలో తర్ఫీదు ఇవ్వాలన్నారు. విద్యార్థులు ఖాళీ సమయాల్లో దగ్గర్లో ఉన్న గ్రంథాలయాలకు వెళ్లే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.

ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం

ప్రజాశక్తి-అనకాపల్లి : సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం ఆధ్వర్యాన మంగళవారం జివిఎంసి బాలిక ఉన్నత పాఠశాలలో ప్రపంచ పుస్తక దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా హైస్కూల్ విద్యార్థులకు 'పుస్తకం-విజ్ఞానానికి వరదాయకం' అన్న అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 30 మంది విద్యార్థినులు పాల్గొనగా నలుగురు విజేతలకు హైస్కూల్ హెచ్ఎం రుధిరా రాణి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వినకోట నీలేశ్ గుప్తా, పట్నాల కృష్ణ మోహన్, రొబ్బి మల్లేశ్వరరావు, కొత్తూర్తి రామారావు, బొడ్డు సోమరాజు, స్కూల్ టీచర్లు బి.తులసీ దేవి, వివిఆర్.రాజేశ్వరి, పి.దేవి, విద్యార్థినులు పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి-పరవాడ : పార్టీలతో సంబంధం లేకుండా నిస్వార్థంగా గ్రామ సచివాలయం వ్యవస్థ ద్వారా సేవలు అందిస్తున్న వైసిపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు వైసిపి అభ్యర్థులను గెలిపించాలని పరవాడ మాజీ సర్పంచ్, వైసిపి సీనియర్ నాయకులు చుక్క రామునాయుడు మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలో గ్రామ వాలంటీర్లను నియమించి పై నుంచి ఎటువంటి సిఫార్సులు లేకుండా నిజమైన అర్హులను గుర్తించి ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించినట్లు పేర్కొన్నారు. మళ్ళీ ఇలాంటి నిజాయితీ గల ప్రభుత్వం రావాలంటే వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్ రాజ్‌కి, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుకి ఓట్లు వేయాలని కోరారు.

బినామీ పేర్లతో సారా వ్యాపారం

ప్రజాశక్తి-అనకాపల్లి : మద్యపానం నిషేధం అని చెప్పి ఓట్లు అడిగిన ముఖ్యమంత్రి జగన్ నిషేధం చేయలేదు సరి కదా తనే సొంతంగా బినామీ పేర్లతో అధిక ధరలతో సారా వ్యాపారాలు చేస్తున్నాడని అనకాపల్లి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ ఆరోపించారు. అటువంటి ముఖ్యమంత్రికి మళ్లీ ఓటు అడిగే హక్కు లేదన్నారు. మండలంలోని మామిడిపాలెం. బవులవాడ గ్రామాల్లో కొణతాల రామకృష్ణ మంగళవారం ఉపాధి హామీ పథకం కూలీలతో సమావేశమై మాట్లాడారు. ఎక్కడ చూసినా భూకబ్జాలు, మైనింగ్ వ్యాపారాలే తప్ప అభివృద్ధి లేదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ఎంపీ రుత్విక్, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

బొడ్డేడ మురళి ఆధ్వర్యంలో ప్రచారం

జీవీఎంసీ 80వ వార్డులో చినరామస్వామి కోవెల నుండి విల్లూరి జోగి నాయుడు వీధి, దొడ్డ వీధి మీదుగా దాసరి గడ్డ రోడ్డు వరకు తెలుగు యువత జిల్లా ఆధికార ప్రతినిధి బొడ్డేడ మురళి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బొడ్డేడ జోగినాయుడు, మళ్ళ శ్రీను, మారిశెట్టి భాస్కరరావు, బుద్ద ఈశ్వరావు సూరిశెట్టి రాముడు, కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, కర్రి సన్యాసినాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థి నామినేషన్‌కు తరలిరావాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ బుధవారం నామినేషన్ దాఖలు చేస్తున్న నేపథ్యంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలి రావాలని టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, సి.ఎం.రాజేష్‌తో కలిసి ఆయన మాట్లాడారు. బుధవారం సాయంత్రం 4గంటలకు సుంకర మెట్ట జంక్షన్ నుండి భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోట్ని బాలాజీ, ధనాల విష్ణు చౌదరి, కుప్పిలి జగన్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన కృష్ణ

ప్రజాశక్తి-మాడుగుల:ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చిన తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని ఎస్‌కోట సిరికి రిసార్ట్‌లో మర్యాదపూర్వకంగా కలిశానని జనసేన ఇన్చార్జ్ రాయపరెడ్డి కృష్ణ తెలిపారు. మాడుగుల నియోజకవర్గంలో ఎన్నికల, రాజకీయ పరిస్థితుల్ని అడిగి తెలుసుకున్నారని చెప్పారు. నియోజకవర్గంలో ఉమ్మడి అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థుల గెలుపునకు అందరూ కలిసి కష్టపడి పని చేయాలని చంద్రబాబు నాయుడు సూచించినట్లు ఆయన తెలిపారు.

వైసిపి నుండి జనసేనలో చేరిక

ప్రజాశక్తి-సబ్బవరం : సబ్బవరం మేజర్ పంచాయతీ రెండో వార్డ్ మెంబర్ తాటిపాముల శేఖర్, జిల్లా దళిత చైతన్య సేవా సంఘం అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ రావు, మండల శ్రీనివాసరావు, తీడ రవి తదితరులు మంగళవారం జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జనసేన సీనియర్ నాయకులు బలిరెడ్డి అప్పారావు ఆధ్వర్యంలో పెందుర్తి నియోజకవర్గ జనసేన అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సొలాపు వెంకటేశ్వరరావు, అనకపల్లి సర్పంచ్ కర్రి

సత్తా చాటిన సర్కారు బడులు

ప్రజాశక్తి- విలేకర్ల బృందం

టెన్త్ ఫలితాల్లో అనకాపల్లి, విశాఖ జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ఉత్తమ ఫలితాలు సాధించారు.

చోడవరం:మునుపెన్నడూ లేని విధంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మండలంలో ప్రభుత్వ పాఠశాలలు పదవ తరగతి ఉత్తీర్ణతలో తమ సత్తాను చాటుకున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహణ, ఆధునిక బోధనా పద్ధతులు, ఉపాధ్యాయుల ప్రత్యేక శ్రద్ధ, వసతులు మెరుగు, సకాలంలో పాఠ్యపుస్తకాలు సరఫరా, మిడ్డేమీల్స్ ద్వారా పాఠశాలలోనే మధ్యాహ్న భోజనంతో సమయాన్ని ఆదా వంటి కారణాలు మెరుగైన ఫలితాలకు దోహదం చేస్తున్నట్లు తెలుస్తోంది.

చోడవరం మండలంలో 14 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉండగా, వాటిలో ఒకటి మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, మరొకటి కెజిబివి కాగా, మిగిలిన 12 జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు. ఈ పాఠశాలల నుండి ఈ ఏడాది 756 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 676 మంది పాసై 89.40 శాతం ఉత్తీర్ణత సాధించారు. చోడవరం గురుకుల పాఠశాల శత శాతం ఉత్తీర్ణత సాధించింది. ఈ పాఠశాల విద్యార్థులు కె.ధనలక్ష్మి (588 మార్కులు), ఎం స్వాతి (585) సాధించారు. లక్ష్మీపురం ఉన్నత పాఠశాల 109 మందికి 104 మంది (95 శాతం) ఉత్తీర్ణత సాధించగా, వినోద్ (577), కె.జైరాం (576) మార్కులు తెచ్చుకున్నారు. కెజిబివి నుండి 38 మంది విద్యార్థులకు 36 మంది (94 శాతం) ఉత్తీర్ణులయ్యారు. లక్కవరం ఉన్నత పాఠశాల నుండి 53 మందికి 50 మంది (94 శాతం) పాసయ్యారు. గవరవరం జెడ్‌పి హైస్కూల్ నుండి 29 మందికి 26 మంది (89శాతం), జుత్తాడ స్కూల్ నుండి 24 మందికి 22 మంది (90 శాతం), చోడవరం హైస్కూల్ నుండి 106 మందికి 89 మంది (83 శాతం), గాంధీ గ్రామం జెడ్‌పి హైస్కూల్ నుండి 85 మందికి 74 మంది (87శాతం), గౌరీపట్నం జడ్పీహెచ్ నుండి 28 మందికి 25 మంది (89 శాతం), గోవాడ హైస్కూల్ నుండి 106 మందికి 89 మంది (83శాతం) ఉత్తీర్ణత సాధించారు. ముత్యాల్తి హైస్కూల్ నుండి 30 మందికి 26 మంది (86 శాతం), దుడ్డుపాలెం హైస్కూల్ నుండి 24 మందికి 21 మంది (87శాతం), పిఎస్ పేట హైస్కూల్ నుండి 50 మందికి 45 మంది (90 శాతం) జన్నవరం హైస్కూల్ నుండి 44 మందికి 39 మంది (88 శాతం) ఉత్తీర్ణత సాధించారు.

వికసించిన విద్యా కుసుమాలు

సబ్బవరం:మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి 530 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 430 మంది (81 శాతం) ఉత్తీర్ణులైనట్లు ఎంఈవో లక్ష్మణరావు తెలిపారు. సబ్బవరం ప్రభుత్వ పాఠశాలకు చెందిన బి.మోన్విత 583 మార్కులతో మండల టాపర్‌గా, సబ్బవరం కెజిబివికి చెందిన ఎల్.మౌనిష 569 ద్వితీయ స్థానంలో, సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన జి.భాగ్యశ్రీ 563 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. సబ్బవరం కెజిబివి నుండి 38 మందికి 38 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎల్.మౌనిష 569, టి.పూజిత 538, కె.ఎర్నమ్మ 523 మార్కులు సాధించారు. తవ్వవానిపాలెం హైస్కూల్ నుంచి 27 మందికి 24 మంది ఉత్తీర్ణత సాధించగా, వి.తేజశ్రీ 506 మార్కులు సాధించింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 70 మందికి 58 మంది ఉత్తీర్ణులయ్యారు. టి.పూర్ణచంద్, టి.దిలీప్‌లు 530, జె.ప్రదీప్ 508 మార్కులు సాధించారు. రావలమ్మపాలెం జెడ్‌పి హైస్కూల్ నుండి 81 మందికి 62 మంది పాసయ్యారు. ఎస్.నూతన శ్రీ 538, కె. రమ్య 524 సాధించారు. సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 84 మందికి 73 మంది పాసయ్యారు. బి.మోన్విత 583, జి.భాగ్యశ్రీ 563, వై.టీనా 554 సాధించారు. మల్లునాయుడుపాలెం జెడ్‌పి హైస్కూల్ నుండి 56 మందికి40 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎ.మానస లక్ష్మి 547, జి.లలిత 518 సాధించారు. నంగినారపాడు జెడ్‌పి హైస్కూల్ నుండి 78 మందికి 59 మందిది ఉత్తీర్ణులయ్యారు. కె.యామిని 516, కె.దివ్యశ్రీ 503 మార్కులు సాధించారు.

అనూష

జెడ్‌పి హైస్కూల్ విద్యార్థి అభిరామ్‌కు 583 మార్కులు

కశింకోట: మండలంలోని తాళ్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి వై.అభిరామ్ పదో తరగతి పరీక్షల్లో 583 మార్కులు సాధించాడు. అభిరామ్‌ను హెచ్ఎం విజయలక్ష్మి సుమన్, ఉపాధ్యాయులు అభినందించారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

కశింకోట : మండలంలోని తేగాడ మోడల్ పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపల్ మార్త తిలికం తెలిపారు. పాఠశాలకు చెందిన ఎవివి.శివ (584), వింధ్య (581), రోషిణి (581), బావ్య (575) అత్యధిక మార్కులు సాధించినట్లు వెల్లడించారు.

నక్కపల్లి :ప్రభుత్వ పాఠశాలలు పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించాయి. మండలంలోని 78.7 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గొడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పి ఎ ఎస్ డి జగదీష్ 581 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. ఇదే స్కూల్ నుంచి సిహెచ్ బాలనంద పార్థు 571 మార్కులు, వివిఎస్ ఎస్ సుభాష్ 567 మార్కులు సాధించి ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారన్నారు. గొడిచెర్ల హైస్కూల్ 84 శాతం ఉత్తీర్ణత సాధించి, విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం 98 శాతం, ఉద్దండపురం 98, రెసిడెన్షియల్ 91, నక్కపల్లి బాలికల ఉన్నత పాఠశాల 89, వేంపాడు హైస్కూల్ 87, డిఎల్ పురం హైస్కూల్ 84, దేవవరం హైస్కూల్ 83, చినదొడ్డిగల్లు హైస్కూల్ 82, జానకయ్య పేట హైస్కూల్ 70 శాతం సాధించి ప్రైవేట్ పాఠశాలల కంటే పది ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశాయి. గురుకులం విద్యార్థులు కారె విశాలాక్షి దేవి 553, బండారు వైదేహి 545, బోని ప్రియ వర్షిని 542 మార్కులు సాధించి సత్తా చాటారు.

జగదీష్

పార్థు

మాడుగుల: పదో తరగతి పరీక్షల ఉత్తీర్ణతలో బాలికలు పై చేయి సాధించారు. మండలంలో అన్ని పాఠశాలల నుండి 746 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా దీనిలో 670 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాల (ఆంగ్ల మాధ్యమం)లో మండలంలోని కెజె పురం జడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఆళ్ల ఉదయశ్రీ 583 మార్కులు సంపాదించి మండలంలో మొదటి స్థానం సాధించింది. వీర నారాయణం జడ్పీ హైస్కూల్ చెందిన విద్యార్థిని రాపేటి హేమశ్రీ 578 మార్కులు, ఎం.కోడూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఎ.వసంత 574 మార్కులు సాధించారు.

అనకాపల్లిడెస్క్:పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన నర్సీపట్నం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు కోనా భవితేష్(594), వంటాకుల వైశాలి దేవి(587), అడిగర్ల హేమ లక్ష్మణ కుమారి(586)లను మండల విద్యాశాఖ అధికారి సిహెచ్. తలుపులు నగదు బహుకరణ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి మాట్లాడుతూ, తమ పాఠశాల విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలలో రెండవ స్థానంలో నిలవడం చాలా సంతోషకరమైందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కోనా శ్రీనివాస్, వంటాకుల శ్రీనివాసరావు, అడిగర్ల రమణ, సీఆర్ఎంటి పూడి వెంకట్రావు పాల్గొన్నారు.

ఆరిలోవ : చినగదిలి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళవారం తోటగరువు ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారులు సిహెచ్.రవీంద్రబాబు, పి.అనురాధ పాల్గొన్నారు. 14 ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భీమిలి మండలంలో మజ్జిపేట టాప్

టెన్త్‌లో 97.5 శాతం ఉత్తీర్ణత

భీమునిపట్నం : భీమిలి మండలం మజ్జిపేట జెడ్పీ హైస్కూల్లో టెన్త్ (ఇంగ్లీష్ మీడియం) పరీక్షలు రాసిన 46 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో నడిమింటి నవ్య 550 మార్కులు సాధించినట్లు ప్రధానో పాధ్యాయులు పి. ఉషారాణి తెలిపారు. తెలుగు మీడియంలో 32 మంది పరీక్షలు రాయగా, 30 మంది ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. వీరిలో కోరాడ ప్రవళిక 560 మార్కులు సాధించినట్లు తెలిపారు. మొత్తంగా 97.5 శాతం ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాఉలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

ప్రవళిక

అక్కాచెల్లెళ్లు సత్తా

కొత్తకోట:టెన్త్ ఫలితాల్లో అక్కాచెల్లెళ్లు సత్తా చాటారు. రావికమతం జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువుతున్న సుజనశ్రీ, సంజనశ్రీలు అక్కాచెల్లెళ్లు. వీరిలో సుజనశ్రీ 568మార్కులు, సంజనశ్రీ 559 మార్కులతో స్కూల్ ఫస్ట్, థర్డ్ సాధించారు. ఈ విద్యార్థినుల తండ్రి గుడాల గంగాధర్ ప్రభుత్వ ఉద్యోగి, తల్లి గృహిణి. గంగాధర్ ప్రభుత్వ ఉద్యోగి అయినా ప్రభుత్వ పాఠశాలల్లో చదవించి ఉద్యోగులు అందరికీ ఆదర్శంగా నిలిచారు. వీరిని ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని గంగాధర్ కోరారు. హెచ్ఎం, ఉపాధ్యాయులందరూ ప్రయివేటు పాఠశాలలకు దీటుగా వారాంతపు, నెలవారీ పరీక్షలు, ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్, సెలవు రోజుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో తమ పిల్లలు మెరుగైన ఫలితాలు సాధించారని, వీరికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

సుజనశ్రీ, సంజనశ్రీ

సర్టిఫికెట్లు అందజేస్తున్న హెచ్ఎం

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి-నక్కపల్లి:వృత్తి విద్యతో ఉద్యోగ అవకాశాలు త్వరితగతిన లభిస్తాయని గొడిచెర్ల హైస్కూల్ హెచ్ ఎన్.రామ ప్రతాప్‌రావు, వృత్తి విద్యా ఉపాధ్యాయులు పి విష్ణు అన్నారు. పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు ఒకేషనల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా కంప్యూటర్ శిక్షణ అభ్యసించిన విద్యార్థులకు 12 రోజుల పాటు ఇంటర్న్ షిప్ పై పూర్తి చేసినందుకు గాను విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ, విద్యార్థులు ఒకేషనల్ టెక్నికల్ కోర్స్ అభ్యసించడంతో ఉన్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు త్వరగా లభిస్తాయని తెలిపారు. విద్యార్థులు ఈ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న అనిత

అనిత ప్రచారం

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని సీతంపాలెం గ్రామంలో గురువారం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత ప్రచారం చేపట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి, జనసేన ,బిజెపి శ్రేణులతో కలిసి గ్రామంలో ప్రజాగళం యాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ ,ప్రజా సమస్యలను అడుగుతూ ప్రచారం చేసారు. సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

మాట్లాడుతున్న జోగులు

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని రాజయ్యపేటకు చెందిన పలువురు వైసిపిలో చేరారు. ఈ మేరకు మంగళవారం పాయకరావుపేట నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. రాజయ్యపేట గ్రామానికి చెందిన మైలపల్లి బాబ్జి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు టిడిపి, జనసేన నుండి వైసిపిలో చేరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పార్టీ మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి పాల్గొన్నారు.

అనకాపల్లిడెస్క్:నర్సీపట్నంనియోజకవర్గ జనసేన నాయకులు గుండుబోగుల శ్రీనివాసరావు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైసిపి నియోజకవర్గ నాయకులు రుత్తల యర్రాపాత్రుడు, చింతకాయల సన్యాసిపాత్రుడు సమక్షంలో ఆయన వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. జనసేన నాయకులు శ్రీనివాసరావు గతంలో నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్‌గాను, పార్లమెంటరీ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గాను పని చేసి ఉన్నారు. అలాగే గతంలో ప్రజారాజ్యం పార్టీకి కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, గొలుగొండ మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, పుత్తడిగైరంపేట సర్పంచ్ పత్తి రమణ, నాయకులు పాల్గొన్నారు.

ఎండియు ఆపరేటర్‌పై చర్యలు

ప్రజాశక్తి -కోటవురట్ల:ఎన్నికల నియమావళిని అతిక్రమించి చర్యలకు గురికావద్దని సిఎస్‌డిటి అప్పలనాయుడు తెలిపారు. ఇటీవల రామచంద్రపాలెం గ్రామంలో వైసిపి అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేసిన గ్రామానికి చెందిన ఎండియూ ఆపరేటర్ సింగంపల్లి అప్పలనాయుడుపై మంగళవారం చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు అప్పలనాయుడు పై కేసు నమోదు చేయడంతో పాటు అతని వద్దనున్న నిత్యావసర సరుకుల సరఫరా వాహనాన్ని సచివాలయ సిబ్బంది ఆధీనంలో ఉంచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఎస్టిటి అప్పలనాయుడు మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థలో ఉన్న వారంతా ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఉర్దవరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నోటీసును ఇస్తున్న సిఎస్‌డిటి

కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

నేటి నామినేషన్‌ను జయప్రదం చేయండి : ముత్తంశెట్టి

ప్రజాశక్తి -భీమునిపట్నం : భీమిలిలో బుధవారం వేసే తన నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసిపి భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు వైసిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జివిఎంసి రెండో వార్డుకు చెందిన పలువురు ముత్తంశెట్టి సమక్షంలో వైసిపిలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి మాట్లాడుతూ, ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా విజయం తనదే అని జోస్యం చెప్పారు. ఇటీవల పద్మనాభం మండలం నుంచి టిడిపిలో చేరిన వారిలో ఎక్కువ మంది అదే పార్టీకి చెందిన వారని, ఈ తరహా చేరికలు వల్ల వైసిపికి రాజకీయంగా వచ్చిన నష్టం ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎస్.కరుణాకరరెడ్డి, సిహెచ్.భాస్కరరెడ్డి, జీరు వెంకటరెడ్డి, చిప్పాడ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దీనికి ముందు పార్టీ మండల కమిటీ ఆధ్వర్యాన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎంపిపి దంతులూరి వాసురాజు, వైస్ ఎంపిపి బోని బంగారునాయుడు, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ డి.పెదబాబు, ఎఎంసి ఛైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ ఎస్.రఘునాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సిపిఎం ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి- గాజువాక : ఇండియా కూటమి బలపర్చిన సిపిఎం గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మరడాన జగ్గునాయుడు ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.

70వ వార్డులో

జివిఎంసి 70వ వార్డు పరిధి దశమకొండ, శ్రీనివాస్‌నగర్, ఎల్‌బి.నగర్, డ్రైవర్స్ కాలనీ, కుంచమాంబ కాలనీ, చిట్టినాయుడుకాలనీ, ఎర్రగడ్డ కాలనీలో మంగళవారం సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడు ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీచేస్తూ తనను గెలిపించాలని కోరారు. స్థానిక మహిళలను సమస్యలనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, గాజువాక ఇనాం భూ సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదన్నారు. కొండవాలు ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి పట్టాలు పంపిణీ చేయాలని, మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం పోరాట ఫలితంగానే వార్డు పరిధిలో ఉన్న దశమకొండ కాలనీ ఏర్పాటైన విషయాన్ని గుర్తుచేశారు. తనకు చట్టసభకు పంపిస్తే విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోట్లాడతామని చెప్పారు. టిడిపి, వైసిపిలు బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. విశాఖ డెయిరీ కాలుష్యం, గంగవరం పోర్టు కాలుష్యం గాజువాక ప్రజలను పట్టిపీడిస్తున్నాయని చెప్పారు. కార్మిక చట్టాల సాధనకు పోరాటం చేయాలంటే సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు, 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, నాయకులు పి.నర్సింగరావు, మంగ, కోటేశ్వరరావు, పి.శేషరత్నం, బి.పద్మ, ఎం.సుబ్బారావు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ దేముడును కలిసిన జగ్గునాయుడు

మున్సిపల్ సిపిఎం మాజీ కౌన్సిలర్ ఇండుగుల దేముడును ఆయన ఇంటిలో ఇండియా ఫోరం బలపరిచిన జగ్గునాయుడు కలిశారు. తన గెలుపునకు కృషిచేయాలని కోరారు. దీనికి దేముడు స్పందిస్తూ సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆయన్ను కలిసిన 72వ వార్డు సిపిఎం నాయకులకు కొన్ని సూచనలు, సలహాలు దేముడు ఇచ్చారు. అనంతరం స్థానిక చర్చి ఫాదర్‌తో సహా మరో కొంతమందిని జగ్గునాయుడు కలిశారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు బాధ్యులు ఎస్‌వికె.పరశురామ్, పార్టీ నాయకులు ఆర్ఎస్ఎన్.మూర్తి, పెంటకోట వెంకటరావు, ఎల్ఐసి వెంకటరావు, కెటివి.భాస్కర్ పాల్గొన్నారు.

69వ వార్డులో

జివిఎంసి 69వ వార్డు పరిధి షీలానగర్, వెంకటేశ్వర కాలనీ, డెయిరీ కాలనీ ఏరియాలో సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి ఎం జగ్గునాయుడు గెలుపు కోరుతూ మంగళవారం సాయంత్రం సిపిఎం నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం జగ్గునాయుడును గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో వై.సత్యవతి, ఎస్.జ్యోతిశ్వరరావు, జి.మణి, వై.శరత్‌కుమార్, పాల్గొన్నారు.

75వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జగ్గునాయుడు

75వ వార్డులో

జివిఎంసి 75వ వార్డు పరిధి నీలాపువీధి, గొండేసి వీధి, అయ్యన్నపాలెం, పెద్ద కోరాడ వీధుల్లో మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇండియా ఫోరం బలపరిచిన తనకు ఓటు వేసి గెలిపించాలని జగ్గునాయుడు కోరారు. ఎన్నికల ప్రచారంలో యు.రామస్వామి, నమ్మి రమణ, కణితి అప్పలరాజు, పాల వెంకయ్య, పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు

ప్రజాశక్తి-సీతమ్మధార : డిఎం అండ్ హెచ్ఒ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా ప్రమోషన్ పొంది విజిహెచ్‌కు వెళ్లిన వై.నారాయణరావుకు, మానసిక రోగుల ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా డిఎం అండ్ హెచ్ఒ కార్యాలయంలో శిక్షణ పొందుతున్న వేములపాటి హనిత సివిల్ సర్వీసెస్‌లో 887వ ర్యాంకు సాధించినందుకు వీరిద్దరికి వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ పి.జగదీశ్వరరావు మాట్లాడుతూ, ఒక పక్క సర్వీసులో ఉంటూ సివిల్ సర్వీస్ ర్యాంకు సాధించటం అభినందనీయమన్నారు. కలెక్టర్‌గా విశాఖ జిల్లాకు రావాలని ఆయన ఆకాంక్షించారు.

ప్రమోషన్‌పై వెళ్లిన నారాయణరావు గురించి మాట్లాడుతూ, అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా వెళ్లడం ఆనందదాయకమన్నారు. ఇద్దరినీ శాలువాలతో సత్కరిస్తూ చిరు కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.సుమతి, డాక్టర్ పూర్ణేంద్రబాబు, బి.నాగేశ్వరరావు, డాక్టర్ బి.ఉమావతి, డాక్టర్ సమత, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

రైతుల అవసరాల మేరకే పరిశోధనలు

కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి-అనకాపల్లి

రైతుల అవసరాల మేరకే వ్యవసాయ శాస్త్రవేత్తలు తమ పరిశోధనలు చేపట్టాలని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎల్ ప్రశాంతి పేర్కొన్నారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో పనిచేస్తున్న ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, అనకాపల్లి ఆధ్వర్యంలో ఉత్తర కోస్తా మండల వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా మండలి సమావేశం ఆమె అధ్యక్షతన రెండో రోజు మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. విస్తరణ సంచాలకులు డాక్టర్ కె.ఎస్.ఎస్.నాయక్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సహ సంచాలకులు డాక్టర్ పి.వి.కే.జగన్నాథరావు, రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ ప్రతినిధి ఎన్ బాలునాయక్, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల వ్యవసాయ అధికారులు శ్రీధర్, రామారావు ప్రతినిధి, అప్పలస్వామి, శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విస్తరణ సంచాలకులు డాక్టర్ కెఎస్ఎస్‌నాయక్ వేరుశనగలో కొత్తగా వచ్చిన రకాల మీద అవగాహన కల్పించారు. వివిధ పంటల ప్రధాన శాస్త్రవేత్తలు వరి, చెరకు, మొక్కజొన్న, అపరాలు, నూనె గింజలు, చిరుధాన్యాలు, ప్రత్తి, వివిధ పంటలలో కలుపు యాజమాన్యం, ఉద్యాన శాఖ పంటలు, వర్షాధారపు పంటలు సాగులో రైతుల సందేశాలకు సమాధానాలు ఇచ్చారు. వివిధ పంటల శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ అధికారులు, అభ్యుదయ రైతులు వివిధ పంటలపై బృందాలుగా ఏర్పడి వివిధ పంటలలో, ఈ సంవత్సరంలో చేపట్టబోయే పరిశోధనా, విస్తరణ కార్యక్రమాలపై ప్రణాళికలను రూపొందించి, చర్చించారు.

భానుడి భగభగలు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : భానుడు భగభగ మండిపోతుండడంతో ప్రజలు విలవిలలాడుతున్నారు. ఉదయం 9 గంటలకే ఎండ వేడిని తట్టుకోలేక ప్రజలు బయటకు రాలేక ఇబ్బంది పడుతున్నారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న వారి సైతం ఎండవేడికి తల్లడిల్లిపోతున్నారు. కొద్ది రోజులుగా భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారు. వారం రోజులుగా కాస్తున్న ఎండ వల్ల ప్రజలు తమ ప్రయాణాలను విరమించుకుంటున్నారు. దీంతో రోడ్లన్నీ నిర్మాణస్యంగా కనిపిస్తున్నాయి. ఒకవైపు ఎండ వేడిని తట్టుకోలేక విలవిలాడుతుంటే గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ కోతలు అధికమైపోయాయి. గత వారం రోజులుగా పగటి సమయాలలో విద్యుత్ సరఫరా ఉండటం లేదు. దీంతో వృద్ధులు చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం విద్యుత్ కోతలు లేవంటూ ప్రకటిస్తున్నా, అనధికార విద్యుత్ కోతలు అధికంగానే ఉన్నాయి. దీంతో ఉక్క పోత నుండి ఉపశమనానికి ప్రజలు విసనకర్రలతో గాలిని విసురుకుంటూ సేద తీరుతున్నారు.

బాబోయ్ ఎండలు..

కోటవురట్ల : మండలంలో ఉదయం 9 గంటలకే ఎండలు సుర్రుమంటూ దూసుకొస్తున్నాయి. దీంతో ఆరుబయట ఎవరు తిరగలేని పరిస్థితి నెలకొంది. నిప్పులు కక్కుతున్న ఎండలకు ప్రజలు బెంబేలెక్కుపోతున్నారు, మంగళవారం 40 డిగ్రీలకు చేరుకోవడంతో రహదారులు నిర్మానుషంగా దర్శనమిచ్చాయి. ఎండలకు చిరు వ్యాపారులు హడలిపోతున్నారు. గతంలో అధికారుల కార్యాలయాల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేసేవారు. ఇప్పుడు ఎక్కడా చలివేంద్రాలు కానరాని పరిస్థితి నెలకొంది. ఎండవేడిమి తట్టుకునేందుకు ప్రజలు శీతలపానీయాలు సేవిస్తున్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు రోడ్లు నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి.

నిర్మానుషంగా ఉన్న బుచ్చయ్యపేట మండలం వడ్డాది మెయిన్ రోడ్డు

గవిరెడ్డి, పివిజి.కుమార్ ప్యాకేజీ స్టార్లు

- కార్యకర్తల అభీష్టం మేరకు రాజకీయ భవిష్యత్తుపై నిర్ణయం
- టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు

ప్రజాశక్తి-దేవరాపల్లి

మాడుగుల నియోజకవర్గం టిడిపిలో కుట్ర పూరిత రాజకీయాలు జరుగుతున్నాయని, పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి పివిజి.కుమార్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు ప్యాకేజీ స్టార్లుగా మారిపోయారని, వాళ్ల మనుగడ కోసం కార్యకర్తల మనోభావాలను దెబ్బతీశారని టిడిపి నాయకులు నియోజకవర్గం నాయకులు పైలా ప్రసాదరావు ఘాటుగా విమర్శించారు. మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పైలా మాట్లాడుతూ 2019లో చంద్రబాబు, నారా లోకేష్ ఇచ్చిన మాటకు అనుగుణంగా 2024 ఎన్నికల్లో తనకు టికెట్ కేటాయించారని, కాని పైలా ప్రసాదరావు ఓడిపోతారని అధిష్టానానికి తప్పుడు సమాచారం ఇచ్చి, వారి స్వార్ధ ప్రయోజనాల కోసం తనను బలిపశువును చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముగ్గురులో ఎవరికి టికెట్ వచ్చిన కలిసి పని చేయాలని మోదకొండమ్మ సాక్షిగా ప్రతిజ్ఞ, ప్రమాణం చేశామని, వాటిని పివిజి, గవిరెడ్డి విస్మరించారన్నారు. నియోజకవర్గ కార్యకర్తల అభీష్టం మేరకు రెండు, మూడు రోజుల్లో రాజకీయ భవిష్యత్తుపై నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. పైలా తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి పని చేస్తామని నాలుగు మండలాల నుంచి వచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చీడికాడ మాజీ ఎంపీపీ కళా సత్యవతి, పార్టీ నాయకులు పాత్రుని సింహాచలం నాయుడు, మహేష్, బొడ్డు అప్పలనాయుడు, మల్లు గోవింద, కొటాన కోటి, బుచ్చిరాజు, బండారు రామారావు, కర్రి నాయుడు, పెద్దాడ వెంకటరమణ, రెడ్డి బలరాం తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు